అరుణాచలేశ్వర ఆలయ నమూనాలో ఏర్పాటు చేసిన బాలాపూర్ గణేష్ మండపం (ఇన్‌సెట్లో బాలాపూర్ బొజ్జ గణపయ్య)

అరుణాచలేశ్వర ఆలయ నమూనాలో

కొలువు దీరనున్న బాలాపూర్ గణపతి

సరూర్‌నగర్.. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, లడ్డూ వేలాల్లో ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గణనాథుడు ఈ సారి ప్రముఖ పుణ్యక్షేత్రమైన తమిళనాడులోని అరుణాచలేశ్వర ఆలయ నమూనాలో ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరనున్నాడు. నిష్ణాతులైన కళాకారులతో బాలాపూర్ గ్రామంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ మండపాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించారు. దేశంలోనే సుప్రసిద్ధమైన తమిళనాడులోని అరుణాచలేశ్వర ఆలయం నమూనాలో ఏర్పాటైన బాలాపూర్ గణనాధుని మండపం విశేషంగా ఆకట్టుకుంటున్నది. బాలాపూర్ గణేష్ ఉత్సవాలను చాలా సంవత్సరాల నుండి సమర్థవంతంగా నిర్వహిస్తున్న అధ్యక్షుడుడు కళ్ళెం నిరంజన్‌రెడ్డి పర్యవేక్షణలో బుధవారం గణేష్ విగ్రహ ప్రతిష్టాపన పూజలకు సర్వం సిద్ధం అయ్యింది.



హైదరాబాద్ వార్త

వేడుకలకు సిద్ధమైన ఖైరతాబాద్

శ్రీ పంచముఖ లక్ష్మీ మహాగణపతి

హైదరాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త : తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి గాంచిన ఖైరతాబాద్ మహాగణపతి వినాయక చవితి వేడుకలకు సిద్ధమయ్యాడు. ఈ ఏడాది "శ్రీ పంచముఖ లక్ష్మీ మహాగణపతి" రూపంలో భక్తులకు కనువిందు చేస్తున్నాడు. గణేషుడికి కుడివైపు శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి, ఎడమ వైపున శ్రీ త్రిశక్తి మహాగాయత్రీ దేవి కొలువుతీరారు. ఖైరతాబాద్ బాడా గణేషున్ని చూసేందుకు భక్తులు బార్లు తీరారు. 60 ఏళ్లలో మొదటిసారిగా ఖైరతాబాద్ గణనాధుడిని మట్టితో తయారు చేశారు. ఈ ఏడాది మహాగణపయ్య 50 అడుగుల ఎత్తులో భక్తులకు దర్శనమిస్తున్నారు. 150 మంది కళాకారులు జూన్ 10 నుంచి గణేష్ విగ్రహం తయారీ పనులు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనం హుస్సేన్‌సాగర్‌లోనే జరగనుంది. ఖైరతాబాద్ గణేష్ తయారీకి కోటి 50 లక్షల రూపాయల వ్యయం అయినట్లు సమాచారం. దాదాపు పనులన్నీ పూర్తికావడంతో సోమవారం నిర్మాణానికి ఉపయోగించిన కర్రలు పూర్తిగా తొలగించి మహాగణపతి భక్తులకు సంపూర్ణ దర్శనం కల్పించారు. గణేషుడికి కుడివైపున శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యస్వామి, ఎడమ వైపున శ్రీ త్రిశక్తి మహాగాయత్రీ దేవి కొలువు తీరారు.

మట్టి వినాయకులను పంపిణీ చేసిన డిప్యూటీ స్పీకర్

తార్నాక, ఆగస్టు 30 ప్రభాతవార్త: డబుల్ హార్స్ మిరపగుండ్ల సంస్థ ఆదర్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలను డిప్యూటీ స్పీకర్ పద్మా రావుగౌడ్ భక్తులకు, స్థానిక ప్రజలకు అందజేశారు. మట్టివిగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని పద్మారావుగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ పెద్దన్న రాజేష్‌గౌడ్, డబుల్ హార్స్ మిరపగుండ్ల సంస్థ ఏరియా మేనేజర్ ప్రవీణ్‌గౌడ్, క్రిష్ణ, ప్రకాష్ పాల్గొన్నారు.

న్యూమోనియా

లక్షణాలతో ఆస్పత్రులకు క్యూకడుతున్న బాధితులు

పెరుగుతున్న గొంతు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు ❐ జాగ్రత్తలు తీసుకోవాలి : వైద్యుల సూచన

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: ఇటీవల వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో చిన్నారులు న్యూమోనియాతో వణికిపోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులను పరిశీలిస్తే ప్రతి పదిమందిలో కనీసం రెండు న్యూమోనియా కేసులే ఉంటున్నాయి. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి ఐదేళ్లలోపు ఈవ్యాధి బారిన అధికంగా పడుతు న్నారు. పలువురు మృత్యువు బారినపడుతున్నారు. ప్రభుత్వ పరంగా వైద్యసేవలు అతంత మాత్రమే కావడంతో పేదలు బాధితులవుతున్నారు. దగ్గు, గొంతు నొప్పి,చెవి ఇన్‌ఫెక్షన్లు ,న్యూమోనియా, బ్రాంకైటీస్, ఆస్తమాతోపాటు శ్వాసతీసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ చిన్నపిల్లల ఆస్పత్రి నిలోఫర్‌లో కూడా గత వారం నుంచి వివిధ రకాల సమస్యలతో చికిత్స కోసం పిల్లను తల్లిదండ్రులు తీసుకువస్తున్నారు. సాధారణ రోజుల్లో 600వరకు ఓపి ఉంటే అది వెయ్యికి దాటింది. అందులో సుమారు 50-100కేసుల న్యూమోనియా లక్షణాలతో ఉంటున్నట్లు తెలుస్తుంది. కేవలం నిలోఫర్ మాత్రమే కాకుండా గాంధీ, ఉస్మానియా, ఫీవర్ ఆసుపత్రికి సైతం రోగుల సంఖ్య పెరిగింది. ఈవ్యాధి బారిన పడేవారిలో పెద్దల్లో మద్యపానం, ధూమపానం, సమాయనికి ఆహారం తీసుకపోవడం వల్ల ఈవ్యాధి వస్తుండగా,చిన్నారుల్లో వ్యాధి నిరోదకశక్తి తక్కువగా ఉండటం వల్ల,టీకాలు సరిగా వేయించకపోవడం వల్ల సమంక్రమించే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రధానంగా గాలీనీరు ద్వారా ఇది సక్రమిస్తుంది. చిన్నారుల్లో పీల్చే గాలి, తాగేనీరు ద్వారా వ్యాధికారక బ్యాక్టీరియా లైదా వైరస్ గొంతు నుంచి ఊపిరితిత్తులకు చేరతుంది.అప్పుడు ఊపిరితిత్తుల రుగ్మతకు గురై న్యూమోనియాగా మారుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించకపోతే ఊపిరితిత్తుల నుంచి రోగపీడిత రక్తం గుండెకు సరఫరా అవుతుంది. గుండె ఇతర అవయవాలకు రక్తాన్ని పంపు చేయడంతో శరీరమంతా ఇన్‌ఫెక్షన్ అవుతుంది.

నాలుగు రకాలుగా సోకే అవకాశం.. వ్యాధి తీవ్రతను బట్టి నాలుగురకాలుగా విభజించారు. బ్యాక్టీరియల్ నియోనియా, వైరల్ న్యూమోనియా శ్వాశకోస సంబంధిత న్యూమోనియా, ఫంగల్ న్యూమోనియా. బ్యాక్టీరియా వ్యాధి సాధారణంగా వచ్చేంది. దీనివల్ల శ్వాస తీసుకోవడంలో సమస్యలు వస్తాయి. ఇన్‌ఫ్లూయిజా ఏ, బి వ్యాక్సిన్లతో నివారించవచ్చు. శ్వాసకోస న్యూమోనియా శుభ్రంలేని ఆహారం, ద్రవాల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఫంగల్ నియోనియా విషజ్వరం వచ్చినప్పుడు ఫంగస్‌ల కారణంగా వస్తుంది. ఆహారం తీసుకోవడంలో ఇబ్బంది పడటం, వాంతులు అలవుతుంటే మాత్రం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయించడం అవసరం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూయోనియాకు సంబంధించి ఇచ్చే పీవీసీ వ్యాక్సిన్లు అందుబాటులో లేవు. వీటిని కొనుగోలు చేయాలంటే కనీసం 2వేల నుంచి 4వేల వరకు ఉంటుంది. కొన్ని రాష్ట్రాల్లో వీటిని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుండగా, మన దగ్గర మాత్రం ఇంకా అందుబాటులో రాలేదు. దీంతో బాధితులు ప్రైవేట్ ఆస్పత్రులను అశ్రయించాల్సి వస్తుంది. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సగటున రూ.5వేల నుంచి 7వేల వరకు ఖర్చవుతుంది. చలితీవ్రత పెరగడం,కేసుల తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూయోనియాకు సంబంధించిన చికిత్సలపై దృష్టి సారించి ప్రాణాపాయం నుంచి కాపాడాల్సిన ఆవశ్యకత ఉంది.

ఈ జాగ్రత్తలు అవసరం.. పిల్లలను బడులకు పంపే ముందు ఉన్నిదుస్తులు,షూ,చేతులకు తొడుగులు, కాళ్లు చేతులకు కప్పిఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటినే - నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, ఎన్ఐసీయూ ఉన్న శిశువులు,అప్పుడే పుట్టిన శిశువుల పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చేతులు శుభ్రం చేసుకోకుండా వారిని తాకకూడదు. గర్భిణులు, అయిదేళ్లలోపు పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి ఉదయం, సాయంత్రం వేళ్లలో బయటకు తిరగకుండా చూసుకోవాలి. అవయవ మార్పిడి చేసుకున్న వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఇలాంటి వారు త్వరగతిన వైరల్ వ్యాధులభారిన పడతారు. బయటకు వచ్చేటప్పుడు ముక్కు,నోరు, చెవులు, కప్పే మాస్కులను ధరించాలి. ఉన్ని దుస్తులను వేసుకోవాలి. ఎయిడ్స్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక రోగుల్లో వ్యాధి నిరోదశక్తి తక్కువ దీంతో శ్వాసకోశ, ఊపిరితిత్తుల వ్యాధులు దాడి చేసే అవకాశం ఉంది. బయట నుంచి ఇంటికి వచ్చినప్పుడు కాళ్లు,చేతులు, ముఖ్యం సబ్బుతో కడుక్కోవడ మంచింది. ఒకరి నుంచి మరొకరికి వైరల్ వ్యాధులు సోకకుండా చూసుకోవచ్చు. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేతి రుమాలు ముక్కు, నోటికి అడ్డంగా పెట్టుకోవాలి. మరుగుదొడ్లను వినియోగించాక సబ్బుతో చేతులు కాళ్లు కడుక్కోవాలి. పెంపుడు జంతువులను తాకినప్పుడు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. భోజనం వండే సమయంలో శుభ్రత పాటించాలి. సాధ్యమైనంత వరకు చల్లని పదార్థాలు, పానియాలకు దూరంగా ఉండాలి. గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు పిల్లలు, వృద్ధులు, న్యూమోనియా, స్వైన్‌ఫ్లూ సోకకుండా వ్యాక్సిన్లు తీసుకోవాలి.



కోట్లలో సీట్ల బేరం

డిమాండ్ కోర్సులపై ఇంజినీరింగ్ కాలేజీల ఇష్టారాజ్యం ■ ఇప్పటి నుంచే కాలేజీ మేనేజ్‌మెంట్ల కోటాపై జోరుగా దందాలు?

హైదరాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్య ప్రస్తుతం పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందని ద్రాక్షగానే మిగులనుందా? ఎలాంటి తారతమ్యాలు లేకుండా చూడాల్సిన పాలకులు పట్టించుకోనందుకే సీట్ల బేరసారాలు జరుగుతున్నాయా? అసలు తక్కువ ర్యాంకు ఉన్న వాళ్లను గుర్తించి వారి నుండి ఇష్టానుసారంగా లక్షలకు లక్షల్లోనే ఫీజులు వసూలు చేసేస్తున్నారా? అంటే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఔననే సమాధానాలు వినవస్తున్నాయి. కళాశాలలపై సర్కారు వర్గాల సరైన అజమాయిషీ కొరవడినందుకేనన్న ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇంజనీరింగ్ విద్యకు పేద, మధ్యతరగతి విద్యార్థులు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. పాఠశాల విద్య నుండి అష్టకష్టాలు పడి చదువుకుంటున్న పేద, మధ్యతరగతి విద్యార్థులు భవిష్యత్తులో ఇంజనీర్ కావాలని ఆశిస్తుంటారు. వారి కలలు కల్లలు అయ్యే పరిస్థితులు ఇప్పుడు కనిపిస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. సర్కారు అధికార వర్గాల నిర్లక్ష్యంతోనే ఉన్నత విద్యకు తెలంగాణ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు దూరమవుతున్నారంటున్నారు. ఇటు ఇంజనీరింగ్ విద్య అంటే హైదరాబాదు నగరమే అనే రీతిలో ఇంజనీరింగ్ కాలేజీలు వ్యవహరిస్తున్నాయి. అయా కాలేజీలకు అధికారుల అండగా ఉంటూ వారు చెప్పినట్లు నడుస్తున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున పెల్లుబుకుతున్నాయి. ఇటీవల ఒక పక్క ఇంజనీరింగ్ అలాగే ఎంసెట్ లాంటి కౌన్సిలింగ్‌లు పూర్తికాకముందే మరో పక్కన ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు మేనేజ్‌మెంట్ కోటా సీట్ల బేరసారాలు జోరుగా సాగిస్తున్నారంటున్నారు. ఈ కారణంగానే తక్కువ ర్యాంకు ఉన్న వారిని కూడా గుర్తించి వారి నుంచి లక్షల్లోనే ఫీజులు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. ఇంజనీరింగ్‌లో ఏ కోర్సు తీసుకున్నా ఇలానే ఉందంటున్నారు. కొందరు అయితే కంప్యూటర్ సైన్స్ కోర్సు పేరుతో ఇష్టారాజ్యంగానే విద్యార్థుల తల్లిదండ్రులను దోచేస్తున్నారంటున్నారు. కేవలం మేనేజ్‌మెంట్ కోటా సీట్ల అమ్మకం కోసం దాదాపు అన్ని కాలేజీలు ప్రత్యేక వ్యవస్థనే ఏర్పాటు చేసుకుని ఉంటాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. రిజల్టు వచ్చిన విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరకముందు నుంచే బేరసారాలు జోరందుకుంటాయంటున్నారు. ఫలానా కోర్సుకు ఫీజు ఇంత ఉంటుందని, ముందుగానే బుక్ చేసుకుంటే అందులో కనీసం 30 నుండి 40 శాతం వరకు రాయితీ లభించే ఛాన్స్ ఉంటుందంటూ ఊరడిస్తున్నారు. ఉన్నత పాఠశాల, ఇంటర్ కాలేజీ స్థాయిలోనే ప్రైవేటు స్కూల్ యాజమాన్యాల ఆగడాలను చూసిన తల్లిదండ్రులు ఎంతకో ఒకంతకు సీట్లను బుక్ కూడా చేసేసుకుంటున్నారు కూడా. ఉదా.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ సీట్లు సుమారుగా 30 నుండి 35 వేల వరకు ఉంటున్నాయి. కాగా ఈ ఏడాదిలో సుమారు వంద లేదా వందకు పైగానే కాలేజీలు, మెకానికల్, సివిల్ విభాగాల్లో సీట్లు తగ్గించుకుని కంప్యూటర్ సైన్స్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్‌అలాగే సైబర్ సెక్యూరిటీ , డేటా సైన్స్ కోర్సులకు భారీగా డిమాండ్ ఉంటోంది. ఈ క్రమంలోనే ఆయా ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్లను ప్రైవేటు యాజమాన్యాలు అమాంతం పెంచేసుకున్నాయి . ఈ సీట్లకు ఉన్న డిమాండ్‌ను క్యాష్ చేసుకునేందుకు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటూనే ఉంటున్నా యి. భవిష్యత్తులో మంచి కోర్సులను అభ్యసించే వారికి మంచి ఉద్యోగాలు వస్తాయని ఆశిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు మంచి మంచి కాలేజీల వద్ద క్యూకడుతున్నా రు. ఫలానా కోర్సుకు ఎంత అని అడిగితే ఎంతంటే అంత రేటు చెప్పి మళ్లీ 40 శాతం రాయితీ ఇస్తున్నామంటూ నమ్మబలుకుతున్నాయి. కాగా ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల నిర్వాకాలపై ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి అయితే తీవ్రంగానే స్పందిస్తున్నారు. ఏ ఇంజనీరింగ్ కాలేజీ అయినా సరే షెడ్యూల్ కంటే ముందుగానే అది కూడా రూల్స్‌కు విరుద్ధంగా కనుక చేపడితే ఆ మేనేజ్‌మెంట్ సీట్ల అడ్మీషన్లు చెల్లవుగాక చెల్లవంటున్నారు. ఏవైనా కాలేజీలు ఎక్కడైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హచ్చరిస్తున్నారు. ఎక్కడ ఏ ఇంజనీరింగ్‌కాలేజీ అయినా సరే ఉన్నత విద్యామండలి విధి విధానాలను ప్రక టించిన తర్వాతనే అడ్మీషన్లు తీసుకోవాలని లింబాద్రి సూచిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇంజనీరింగ్ ఫీజులు ఉంటాయని లింబాద్రి చెబుతున్నారు. కాగా రాష్ట్రంలో సగానికి పైగా ఇంజనీరింగ్ కాలేజీలు వివిధ రాజకీయ నాయకుల పెద్దలవే ఉంటున్నాయని, వీరు చెప్పినట్లే సర్కారు, అధికార యంత్రాంగం కూడా ఒకే అనేస్తోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

జిహెచ్ఎంసి పరిధిలో

35 వేలకుపైగా విగ్రహాలు ప్రతిష్ఠించే అవకాశం

గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు: మంత్రి తలసాని

నిమజ్జనం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్ ఆగస్టు 30 ప్రభాతవార్త : జిహెచ్ఎంసి పరిధిలో సుమారు 35 వేలకు పైగా విగ్రహాలను ప్రతిష్టించే అవకాశం ఉందని రాష్ట్ర పశు సంవర్ధక మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. ఈ నెల 31వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం నెక్లెస్‌రోడ్‌లో గల బుద్ధభవన్‌లో ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనం ఏర్పాట్ల పై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్ కుమార్, అడిషనల్ కమిషనర్ సంతోష్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విశ్వజిత్ , నార్త్ జోన్ డిసిపి చందన దీప్తి, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వాటర్ వర్క్స్ ఈఎన్‌సి కృష్ణ, ఎలక్ట్రికల్ డిఈ శ్రీధర్, ఆర్ అండ్ బి ఎస్ఈ అజ్మతుల్లా, ఏసిపిలు సిఐలు సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ కమిటీ ఛైర్మన్ జయరాజ్, సికింద్రాబాద్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు శీలం ప్రభాకర్, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మంత్రి తలసాని మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వ ర్యంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని పండు గలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న విషయాన్ని మంత్రి తలసాని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించే గణేష్ ఉత్సవాలు దేశంలోనే ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయని చెప్పారు.



వలస వచ్చిన నేపాల్ వాసులకు

తెలంగాణ ప్రభుత్వం భద్రత కల్పించాలి

కార్యక్రమంలో పాల్గొన్న నేపాల్ వాసులు

చిక్కడపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త : నేపాల్ దేశం నుంచి బ్రతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన వారికి తెలంగాణ ప్రభుత్వం భద్రత కల్పించాలని ఫార్ వెస్ట్రన్ నెపోలీస్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కటక్ బిస్త్ కోరారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఫార్ వెస్ట్రన్ నెపోలీస్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ బిస్త్ ఆధ్వర్యంలో తీజ్ వేడుక కన్నులపండువగా సాగింది. ఈ కార్యక్రమంలో వయస్సు తేడాలేకుండా బాలికలు, మహిళలు పాటలు పాడుతూ నృత్యాలు చేయడంతో పాటు ప్రార్థన ఆధారాలతో ఈ కార్యక్రమాన్ని ఎంతో సంతోషంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. కటక్ బిస్త్ మాట్లాడుతూ వేల సంఖ్యలో నేపాల్ దేశానికి చెందిన వారు వివిధ వృత్తులలో నగరంలోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్నారని, మహిళలు, పురుషులు కూడా పనిచేస్తున్న వారున్నారని వారందరికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల్లో వీరికి కూడా అవకాశం కల్పించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇంజినీర్ దుర్మరణం

నార్సింగి, ఆగస్టు 30 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఓ ఇంజనీర్ దుర్మరణం చెందాడు. ఈ విషా దకర సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్.ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం పట్టణంకు చెందిన మచ్చ విజయ్(33) బయో మెడికల్ ఇంజనీర్‌గా ఏఐజీ ఆసుపత్రిలో పని చేస్తున్నాడు. ఇతను బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ లోని కాళీమందిర్ వద్ద నివాసం ఉంటున్నాడు. సోమవారం సాయంత్రం విధులు ముంగించుకొని స్కూటీపై ఇంటికి వస్తుండగా తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమి సర్వీసు రోడ్డులో వెనుకవైపు నుంచి వేగంగా దూసుకువచ్చిన డీసీఎం ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ విజయ్ సంఘటనా స్థలంలోనే కన్నుమూశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాంను ఉస్మానియా మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దగ్ధమైన యాక్సిస్ బ్యాంకు ఎటిఎం

నార్సింగి, ఆగస్టు 30 ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు మండలంటుకొని యాక్సిస్ బ్యాంకు ఏటిఎం పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరి ధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేట్ మండలం పుప్పాలగూడ శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న యాక్సిస్ బ్యాంక్ ఏటీఏం సెంటర్‌లో సోమవారం రాత్రి పదిగంటల ప్రాంతంలో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు గుర్తించి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. కరెంటు బంద్ చేసి నీళ్లుపోసి మంటలు ఆర్పేందుకు స్థానికులు ప్రయత్నించారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి సుమారు గంట సమయం కష్టపడి మంటలు ఆర్పారు. ఏటీఏంలో ఎన్ని డబ్బులున్నాయో తెలుసుకునేందుకు రెండు రోజుల సమయం పడు తుందని మేనేజర్ యంకే.మూర్తి నార్సింగి పోలీసులకు తెలిపారు. ఏటీఏంలో మంటలు ఎలా వచ్చాయో కూడా విచారించి తేలుస్తామని పోలీసులు వివరించారు. మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వజ్రోత్సవ భారతికి దేశభక్తిగీతాల స్వరహారతి అద్భుతం

- తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు తంగెడ కిషన్‌రావు

నాంపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగిన వజ్రోత్సవ భారతికి స్వరహారతి సీడి ఆవిష్కరణోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు విశిష్ట అతిథులు రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, రచయిత డా. వడ్డేపల్లికృష్ణ, ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, అయినంపూడి శ్రీలక్ష్మి, రాధాసారంగపాణి, నటేశ్వరశర్మ, పాటల రచయిత డా. బండారు సుజాతశేఖర్, గాయకులు సాయికిరణ్, హరిణి తదితరులతో కలిసి ముందుగా సీడిని ఆవిష్కరించి ప్రముఖ రచయితలు 75 వసంతాల వజ్రోత్సవ భారతికి దేశభక్తి గీతాలతో స్వరహారతినివ్వడం అద్భుతమని, బండారు సుజాతశేఖర్ రచించిన జయహో..., ఏమేరా జెండా త్యాగ్‌కా ఫల్‌హై గీతాలతోపాటు సీడిలోని 6పాటలూ స్వతంత్ర భారతి వజ్రోత్సవ స్ఫూరిని నింపుతూ ప్రజల్లో చైతన్యాన్ని, దేశభక్తిని ప్రేరేపించేవిగా ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని కొనియాడారు. అనంతరం మామిడి హరికృష్ణ, భట్టురమేష్ ప్రసంగించి, చివరిగా రచయిత్రి సుజాతను ఘనంగా సత్కరించారు.



సీడి ఆవిష్కరిస్తున్న కిషన్‌రావు, రమేష్, ఎం.హరికృష్ణ

ఇండోర్ స్టేడియం పనులు పరిశీలించిన కార్పొరేటర్ మందాడి

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 30, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్ కాలనీ డివిజన్ 9వ ఫేస్‌లో ఇండోర్ స్టేడియంను మంగళవారం కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తూ కెపిహెచ్‌బి డివిజన్‌లో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఇండోర్ స్టేడియంలు,షటిల్ కోర్టులు, పార్కులు అభివృద్ధి వంటి కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో 9వ ఫేస్ ఇండోర్ స్టేడియం పనులు దాదాపు పూర్తి కావచ్చాయని త్వరలోనే దీనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సాయిప్రసాద్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టేడియంను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మందాడి

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మట్టివినాయకుల ఏర్పాటు వల్ల కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు కుమ్మరి, శాలివాహన కులస్తులకు చేయూతనందించిన వారమవుతామని చెప్పారు. మట్టి వినాయకుల ప్రతిష్టాపన వల్ల వాయు జలకాలుష్యాన్ని తగ్గుతుందన్నారు.అలాగే వినాయక మండపాల దగ్గర డిజెలు పెట్టకుండా చూడాలని దాని వల్ల శబ్దకాలుష్యాన్ని తగ్గించవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సూర్యలత, శాలివాహన సంఘం మహేష్, ఇతర సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

మూడు సంవత్సరాల బాబును కొట్టి చంపిన నిందుల అరెస్ట్

- వివాహేతర సంబంధమే కారణమని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడి

ధర్నాచౌక్, ఆగస్ట్ 30, ప్రభాతవార్త : మూడు సంవత్సరాల బాబును కొట్టి చంపిన నిందుతులను ముషీరాబాద్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. మంగళవారం ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో సెంట్రల్‌జోన్ డీసీపీ రాజేష్ చంద్ర పూర్తి వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా డిజ్‌పల్లికి చెందిన శివకుమార్, నాగలక్ష్మి దంపతులు, తమ ఇద్దరు కుమారులతో కలసి ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని మోహన్ నగర్‌లో నివసిస్తున్నారు. నాగలక్ష్మికి బంధువు అని చెప్పుకునే ముస్తాల రవి (34) కొన్ని రోజులు శివకుమార్ ఇంట్లోనే ఉంటూ ఉన్నాడు. ఈ క్రమంలో గతనెల జులై నెల 8 వ తేదీ శివకుమార్ దంపతులు బయటకు వెళ్లటంతో రవి శివకుమార్ కుమారుడుని(3) అంగన్‌వాడి కేంద్రం నుండి ఇంటికి తీసుకువచ్చాడు. కాసేపటికి పిల్లవాడు ఆడుకుంటూ కుర్చీ మీదనుండి పడిపోయాడంటూ తల్లి తండ్రులకు ఫోన్‌చేసి చెప్పటంతో నాగలక్ష్మి ఇంటికి వచ్చింది. బాలుడిని తీసుకుని గాంధీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాబు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. బాలుడు చనిపోవటంతో శివకుమార్ ముషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాలుడి వంటిపై గాయాలు ఉన్నట్లు పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో వెల్లడి కావటంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. బాలుడు ప్రమాదవశాత్తూ పడి మృతి చెందలేదని, హత్య చేశారనే కోణంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులకు ముస్తాల రవికి, నాగలక్ష్మికి ఉన్న అక్రమ సంబంధమే హత్యకు కారణమనే విషయం స్పష్టమైంది. చాలా కాలంగా నాగలక్ష్మి, రవి వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. ఇది తెలిసి రవి భార్య అతనిని వదిలి వెళ్లి పోవటంతో శివకుమార్ ఇంటికే మకాం మార్చాడు. శివకుమార్‌ను బయటకు పంపి, రవి, నాగలక్ష్మి కలసి ఉండేవారు. మధ్యాహ్నం అంగన్‌వాడి కేంద్రం నుండి వచ్చే బాబు వారి ఆనందానికి అడ్డుగా ఉన్నాడని భావించి, ఎలాగైనా బాబు అడ్డు తొలగించుకోవాలని రవి, నాగలక్ష్మి పన్నాగం పన్నారు. అందులో భాగంగానే గత నెల 8 వ తేదీ రవి మద్యం సేవించి, బాలుడిని క్రూరంగా హింసించి హత్య చేశాడు. హత్య చేసిన రవిని, రవికి సహకరించిన నాగలక్ష్మిని బుధవారం అదుపులోకి తీసుకుని ఇద్దరి పైన ఫోక్స్ యాక్ట్‌తో పాటు పలు సెక్షన్‌ల క్రింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ విలేఖరుల సమావేశంలో చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, ముషీరాబాద్ సీఐ జహంగీర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రాజేష్ చంద్ర

క్రీడాకారులకు సన్మానం

గన్‌ఫౌండ్రి, ఆగస్టు 30, ప్రభాతవార్త : టిఎన్‌జిఓ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేన్ ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడాకారులను నగదు బహుమతితోపాటు శాలువ కప్పి టిఎన్‌జిఓ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మామిళ్లరాజేందర్, ప్రధాన కార్యదర్శి ఆర్. ప్రతాప్, మంత్రులు మహమ్ముద్‌అలీ, వి.శ్రీనివాస్‌గౌడ్, శాట్స్‌చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో క్రీడాకారులు నిఖిత్‌జరిన్, మహ్మద్ హుసాముద్దీన్, ఈషాసింగ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేన్ మాట్లాడుతూ నిత్యం ఉద్యోగుల సంక్షేమ సమస్యలతో పాటు పడుతూ, సామాజిక కార్యక్రమాల్లో టిఎన్‌జిఓ యూనియన్ పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ ప్రతినిధులు కొండల్‌రెడ్డి, ఉమాదేవి, రవికుమార్,జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్‌కుమార్, ఉపాధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఉమర్‌ఖాన్, కె.శ్రీనివాస్, ఎం.ఎ.ముజీబ్, గీతాసింగ్, నరేష్‌కుమార్, ప్రభాకర్, చంద్రశేఖర్, ఉస్మాన్‌అలీ, రామకృష్ణరెడ్డి, మహమ్మద్‌వహిద్, హరిబాబు, వైధిక్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సన్మానించిన మంత్రులు మహమ్ముద్‌అలీ, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

వినాయక ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

బేగంబజార్, ఆగస్టు 30, ప్రభాతవార్త : వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని మాజీ సెట్విన్ డైరెక్టర్ ఎస్.ధన్‌రాజ్‌మాదిగ ఆధ్వర్యంలో రూపొందించిన వినాయక పోస్టర్‌ను గోషామహల్ నియోజకవర్గం టిఆర్‌ఎస్ నాయకులు నందకిషోర్ వ్యాస్, పి.సంతోష్‌గుప్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని మతాలను,కులాలకు సమాన ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ కార్యకర్త లు పప్పు సింగ్, శైలేందర్, శంకర్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నందకిషోర్‌వ్యాస్, పి.సంతోష్‌గుప్త

పాట మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపకరిస్తుంది

చిక్కడపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త : పాట మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపకరిస్తుందని రాష్ట్ర పోలీసు అధికారి రాందాస్ తేజావత్ అన్నారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ ఆనసభలో మ్యూజికల్ యుఫేరియా అధినేత సత్యకృష్ణ ఆధ్వర్యంలో గాయనీగాయకులు వివేక్ పచోరీ, సోనాలి అచర్జీ, మహాలక్ష్మి మడిచర్ల, మౌసమీ సాహా, డాక్టర్ కె.సురేందర్, మోహన్, రవిసింగ్, అనిర్బాన్, రాజశేఖర్, కెఎస్ఎన్.రెడ్డి తదితరులు అద్భుతంగా గానం చేశారు. వీరు ఆలపించిన హిందీ, తెలుగు, బాంగ్ల బాషల్లో పాడిన పాటలు సంగీతప్రియులను ఓలలాడించింది. ఈ కార్యక్రమంలో వినోద్‌గౌడ్ కూడా పాల్గొన్నారు.

భాష సంస్కరణలో ఒక అగ్గిపిడుగు గిడుగు రామ్మూర్తి పంతులు

నాంపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త : తెలుగుభాష కోసం ఎంతగా పాటుపడినా అప్పటి పాశ్చాత్యభాష విశేషంగా చలామణి అవుతున్న రోజుల్లో పండిత కవులందరూ కావ్యాలు వ్రాయాలన్న, రచనలు చేయాలన్నా వ్యాకరణ సహితంగా పం డితజన పక్షానే భాష ఉండాలి తప్ప పామరులను పట్టించుకోని స్థితిలో సమాజం ఉన్న ఆరోజుల్లో గొంతెత్తిన వ్యక్తి డా. గిడుగు రామ్మూర్తి పంతులని, భాషా సంస్కరణలో ఆయనొక అగ్గిపిడుగు అని, భాషా సంస్కరణ కోసం తన జీవితాన్నే త్యాగం చేశారన్న ప్రముఖ సాహిత్యవేత్త డా. ఓలేటి పార్వతీశం సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యేరీతిలో వారు మాట్లాడుకొంటున్న వ్యావహారిక భాషలోనే రచనలు ఉండాలన్న వ్యక్తి గిడుగు రామ్మూర్తి అని కొనియాడారు. అధ్యాపకుడైన వావిరాల సుబ్బారావు ఆయన రచనా వ్యాపాంగాలను పరిశోధనా ముఖంగా దృష్టిపెట్టి, తెలుగు కథకు కొత్తమార్గాన్ని, సమాంతరమైన రహదారిని ఏర్పాటుచేశారని, చలం కథాసాహిత్యంపైన సాధికారమైన పరి శోధనలు చేసిన వ్యక్తని కొనియాడుతూ గిడుగురామ్మూర్తి పేరున సాహిత్య పురస్కారాన్ని ఏర్పాటుచేసిన శ్రీకళానికేతన్, ఆ పురస్కార గ్రహీత వావిలా సుబ్బారావును ఎంతగానో అభినందించారు. శ్రీకళానికేతన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలుగుభాషా పితామహులు గిడుగురామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో తెలుగు సాహిత్యానికి విశేషకృషిచేసిన ప్రముఖ సాహిత్యవేత్త, చారిత్రక పరిశీలకుడు డా. వావిలాల సుబ్బారావుకు దేవిరెడ్డి-శ్రీకళానికేతన్ సాహిత్య పురస్కారం-2022 ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. ఓలేటి పార్వతీశం విశిష్ట అతిథులు డా. ఓ.శ్రీనివాసరెడ్డి, డా. నాళేశ్వరం శంకరం, ఎం.లక్ష్మారెడ్డి, ఎస్.శ్రీవల్లి తదితరులతో కలిసి డా. వావిలాల సుబ్బారావు దంపతులను ఘనంగా సత్కరించి దేవిరెడ్డి-శ్రీకళానికేతన్ సాహిత్య పురస్కారం ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు.

సాహిత్య పురస్కారం ప్రదానం చేస్తున్న పార్వతీశం

బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థను అరికట్టాలి

చార్మినార్, ఆగష్టు 30, ప్రభాతవార్త : పిల్లలు సమగ్రమైన అభివృద్ధి సాధించాలంటే బాల్య వివాహాలతో పాటు బాల కార్మిక వ్యవస్థను అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని సీనియర్ టిడిపి నాయకులు శ్యామ్ సుందర్ అన్నారు. దూద్‌బౌలిలోని అశ్రిత్ రెయిన్స్ హోమ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు తప్పకుండ చదువుకోవాలని కోరారు.అశ్రిత్ రెయిన్స్ హోమ్ కో ఆర్డినేటర్ వి.పర్వతాలు స్కూల్ మాని వేసిన విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య యొక్క ఉపయోగం, పౌష్టికాహారం తదితర అంశాలపై వివులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అశ్రిత్ టీమ్ యు.అనిత, అజన్య ప్రకాశన్, ఆర్.నాగమణితో పాటు పలువురు పాల్గొన్నారు. కమ్యూనిటీ చైల్డ్ కేర్ హోమ్ సిటీ డెస్క్ మేనేజర్ క్రాంతి కిరణ్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసియా సుల్తానా, అశ్రిత్ హోమ్ డైరెక్టర్ ఎస్.నాగ రాజు, కోఆర్డినేటర్ పర్వతాలు, హోమ్ టీమ్ యు.అనిత, అజన్య ప్రకాశన్, నాగమణితో పాటు పలువురు పాల్గొన్నారు.

పాల్గొన్న టిడిపి నాయకులు శ్యామ్‌సుందర్

చేనేత వస్త్రాలను వాడి కార్మికులకు అండగా ఉండాలి

నార్సింగి, ఆగస్టు 30, ప్రభాతవార్త : ప్రజలందరూ చేనేత వస్త్రాలు వాడి కార్మికులకు అండగా ఉండాలని కోకాపేట్ కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ కమ్యూనిటీ హాల్ వద్ద చేనేత కార్మికులు ఏర్పాటు చేసిన "హ్యాండ్‌క్రాఫ్ట్" స్టాల్స్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం స్టాల్స్‌లలో ఉంచిన చేనేత బట్టలు, కొయ్య బొమ్మలు, చిన్న పిల్లలు ఆడుకునే రక రకాల బొమ్మలు, కర్రలతో చేసిన గృహోపకర వస్తువులను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సర్కారు చేనేత కార్మికులను ఆదుకునేందుకు పించన్లు అందజేస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ చేనేత వస్త్రాలను వాడితే కార్మికులకు లాభాలు వచ్చి వారి కుటుంబ సభ్యులంతా మెరుగైన జీవితాలను అనుభవిస్తారని తెలిపారు. లోకల్‌గా తయారైన వస్తువులను, బొమ్మలను, బట్టలను కొంటే వాటిపైనే ఆధారపడి జీవించే కుటుంబాలకు కొంత ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

బట్టలను పరిశీలిస్తున్న కౌన్సిలర్ శివారెడ్డి

బిసిబిల్లు సాధనకు దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం

ఏపీ,తెలంగాణలోనూ లక్షలాదిమందితో బహిరంగసభలు నిర్వహిస్తాం

రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త : పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం నిర్ణయించిందని సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు మంగళవారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ ,బిహార్, హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్ర కర్ణాటక తమిళనాడు తదితర రాష్ట్రాల్లో పర్యటించి బిసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. అలాగే తెలంగాణలోని నాలుగు ప్రాంతాల్లో ,ఏపీలోని ఆరుప్రాంతాల్లో లక్షమందితో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. గత 75సంవత్సరాలుగా బిసిలకు ఏరంగంలో కూడా కేంద్ర ప్రభుత్వాలు జనాభా ప్రకారం వాటా ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగ, రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో కనీసం ప్రాతినిధ్యం లభించలేదన్నారు. కావున బిసిలకు రావాల్సిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరగాలని బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు వాటాను సాధించుకునే సమయం ఆసన్నమందన్నారు.

మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శిగా పులి సంగప్ప : బిసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా బి వికారాబాద్ జిల్లాకు చెందిన పులి సంగప్పను బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆర్.కృష్ణయ్య నియమించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కోలా జనార్దన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగౌడ్, ఎన్‌సిపి రాష్ట్ర అధ్యక్షులు సామల రవీందర్, ఉదయ్‌నేత, రాజేందర్, రఘుపతి,చంటి, సతీష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులను సన్మానిస్తున్న సుఖేందర్ రెడ్డి

ఉద్యోగుల సేవలు మరువలేనివి

కంటోన్మెంట్, ఆగస్టు 30, ప్రభాతవార్త : ఆర్టీసి సంస్థ మనుగడ కోసం 32 సంవత్సరాల పాటు సేవలు అందించిన ఉద్యోగుల పనితీరును తోటి ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకొని సంస్థను లాభాల బాటలో నడిపించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కంటోన్మెంట్ డిపో అసిసెస్టెంట్ మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. కంటోన్మెంట్ డిపోలో పనిచేసిన ఏ.డి.సి. బుచ్చయ్య, కండక్టర్లు కిషోర్,ప్రసాద్‌లు పదవీ విరమణ చేసిన సందర్భంగా వారికి శాలువ కప్పి పూలమాలల తో ఘనంగా సత్కరించారు. ఆర్టీసీలో పనిచేసిన వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎఫ్. బాల్‌రాజ్, ఉద్యోగ సంఘాల నేతలుఎం. మల్లయ్య, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజించాలి

-పర్యావరణను పరిరక్షించండి

గణపతి విగ్రహాలను అందజేస్తున్న శేషుకుమారి

సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 30, ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరూ మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి అన్నారు. మంగళవారం ఎస్సార్‌నగర్ వీధి నెంబర్ 8, సోనా భాయ్ టెంపుల్ దగ్గర మోత్తం 300 విగ్రహాలను మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి చేతుల మీదుగా వినాయక మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వినాయకుడి ప్రతిమ కెమికల్ రూపంలో పర్యావరణానికి మనమందరం దోహదపడాలన్నారు. మట్టి వినాయకుడికి పూజలు నిర్వహించి మన పరిసరాలను ప్రకృతిని కాపాడుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట డివిజన్ అధ్యక్షుడు హనుమంతరావు, టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అశోక్‌యాదవ్, కూతురు నరసింహా, కట్ట బలరాం, జిత్తు, రాణికౌర్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న బండపల్లి సతీష్ గౌడ్

చిలుకలగూడ మున్సిపల్ గ్రౌండ్‌లో భారి గణనాదుడి ఏర్పాటుకు సిద్ధం

మెట్టుగూడ, ఆగస్టు 30, ప్రభాతవార్త : అకీషా ఫౌండేషన్ చైర్మన్, బిజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండపల్లి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మెట్టుగూడ డివిజన్ పరిధిలోని చిలుకలగూడ మున్సిపల్ గ్రౌండ్‌లో భారి గణనాదుడి ఏర్పాటు చేసేందుకు బండపం ముస్తాబవుతోంది. ప్రతి ఏట అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ సారికూడ పెద్ద ఎత్తున గణణాదుడి వేడుకను నిర్వహించేందుకు పనులు చేస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని బండపల్లి సతీష్ గౌడ్ భక్తులను కోరారు. ప్రజాహితం కోసం తాము వర్గల్ దేవాలయ పూజారులతో శాస్త్రోకంగా, సాంప్రదాయ పద్ధతులతో భక్తి శ్రద్ధలతో గణపతిని పూజా కార్యక్రమాలను చేయబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్ చారి, మెట్టుగూడ మహేష్, వినయ్, రవీందర్, శ్రీనివాస్, వంశీ, శివాజీ, కుషాల్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

రాజేశ్వరరావుకు ఘన సత్కారం

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 30, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కొరడాల నరేష్ మంగళవారం వడ్డేపల్లి రాజేశ్వరరావును వివేకానందనగర్ కాలనీలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బలమైన శక్తిగా ఎదుగుతూ త్వరలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న బిజెపి పార్టీలోకి రావలసిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం నాయకులు ఎల్.రవీందర్‌రెడ్డి, తేళ్ళ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్వరరావును శాలువాతో సత్కరిస్తున్న నరేష్

మట్టి వినాయక ప్రతిమలనే పూజించండి

పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

వట్టి విగ్రహాలను అందజేస్తున్న పుస్తె శ్రీ కాంత్

చిక్కడపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త : కాలుష్యాన్ని తగ్గించాలంటే ప్రతిఒక్కరూ మట్టితో చేసిన వినాయక ప్రతిమలను పూజించాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ పేర్కొన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని సిద్దంశెట్టి అపార్ట్‌మెంట్స్ ఆవరణలో టిఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిఆర్‌ఎస్ యువనేత ముఠాజైసింహా, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్, డివిజన్ నేతలు పోతుల శ్రీకాంత్, ముఠానరేశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, గడ్డమీది శ్రీనివాస్, ఎస్టీ.ప్రేమ్, ఎం.బి.కృష్ణ, పి.సుధాకర్, మహిళా నాయకులు పద్మాసూర్యప్రకాశ్, తుడుం లక్ష్మి, సుధా, సత్య, దుర్గ, రాజ్‌కుమార్, ముఠా శివసింహా, హెచ్.హనుమంతు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ : కాలుష్య నివారణకు మట్టి గణపతులను పూజించాలని మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్‌ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకొని మంగళవారం కంటోన్మెంట్ 2వ వార్డు గన్ బజార్, అర్జున్ నగర్‌ల బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాలను రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గణేష్ నవరాత్రి సందర్భంగా 6 లక్షలకు పైగా విగ్రహాలను జిహెచ్ ఎంసి, హెచ్‌ఎండిఏ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, టిఆర్‌ఎస్ నాయకులు దేవులపల్లి శ్రీను, కుమార్ ముదిరాజ్, ధన్ రాజ్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న మర్రి రాజశేఖ

మార్వాడి సమాజ్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్

మోండా కార్పోరేటర్ కొంతం దీపికను సన్మానిస్తున్న మార్వాడి సమాజ్ ప్రతినిధులు

కంటోన్మెంట్,ఆగస్టు 30 ప్రభాతవార్త: శ్రీ బాబా రామ్‌దేవ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం రాత్రి సికింద్రాబాద్‌లోని మహబూబ్ కళాశాల ఎస్.వి.ఐ.టి.ఆడిటోరియంలో మార్వాడి సమాజ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గజ్జుబాయ్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం అరంగరం వైభవంగా జరిగింది.

స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

హైదరాబాద్ ఆగస్టు 30 ప్రభాతవార్త : రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో వివిధ డిగ్రీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. అచ్యుత దేవి తెలిపారు. మంగళవారం నారాయణగూడలోని కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మ్యాథమెటిక్స్, కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ డేటా సైన్స్ జువాలజీ బాటనీ, పోరెన్సిక్ సైన్స్ ఫుడ్ అండ్ న్యూట్రిషన్, బయోటెక్నాలజీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ లిటరేచర్, హిస్టరీ , జర్నలిజం, బిబిఏ స్టాటస్టిక్స్ , బిబిఏ బిజినెస్ అనాలెటిక్స్, బికాం జనరల్, బికాం కాంప్యూటర్స్, బికాం బిజినెస్ అనాలెటిక్స్ తదితర డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్లు జరగుతున్నాయని వెల్లడించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఈ-శ్రమ్ కార్డు పోస్టర్ ఆవిష్కరణ

మెహిదీపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త : అసంఘటి తరంగంలో పనిచేస్తున్న కార్మికులందరు ఈ-శ్రమ్ కార్డును కలిగి ఉన్నట్లైయితే వారికి సామాజిక భద్రతతో పాటు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు అందుతాయని తెలంగాణ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ స్పెషల్ సెల్ కమిటీ సభ్యులు పత్తెపురపు రామారావు తెలిపారు. సోమవారం గుడిమల్కాపూర్‌లోని సీఎస్‌సీ సెంటర్‌లో మెహిదీపట్నం లేబర్ అధికారిణి మంగూబాయి ఆధ్వర్యంలో ఈ-శ్రమ్ పోస్టర్‌ను ఆవిష్కరించడంతో పాటు కార్మికులకు ఉచితంగా తమ పేరును నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. ఇందులో చేరిన ప్రతి కార్మికునికి ఒక గుర్తింపు కార్డును ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన క్రింద రూ. 2లక్షల ప్రమాద మరణ, అంగవైకల్య భీమా ఉచితంగా అందుతుందన్నారు. ఈ కార్డును తీసుకోవడానికి 16 సంవత్సరాలు పైబడి 59 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ముఖేష్ లావణ్య స్థానిక కార్మికులు పాల్గొన్నారు.

పరీక్షల్లో వచ్చిన తప్పులకు నిరసనగా

ఓ.యూలో అభ్యర్థి ఆత్మహత్యకు యత్నం

ఆర్ట్స్‌కాలేజ్ ముందు ధర్నా చేస్తున్న విద్యార్థులు

తార్నాక, ఆగస్టు 30, ప్రభాతవార్త : ఎస్సై కానిస్టేబుల్ పరీక్షల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించకపోవడంతో పాటు తప్పులను వచ్చాయని ఆరోపిస్తూ మంగళవారం ఓ.యూలో ఓ అభ్యర్థి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులు ఓ.యూ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీగా వచ్చి ఆర్ట్స్ కాలేజ్ ముందు నిరసన తెలిపారు. కానిస్టేబుల్ అభ్యర్థి కొర్ర శ్రీనివాస్ అకస్మాత్తుగా తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అక్కడే ఉన్న పోలీసులు అతనిని అడ్డుకొని స్టేషన్‌కు తరలించారు. అతనితో పాటు మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరిని వదిలి పెట్టాలని కోరుతూ పలువురు విద్యార్థులు ఓ.యూ పిఎస్‌కు వచ్చి అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు అకాడమీ డైరెక్టర్ అశోక్‌తో పాటు తెలంగాణ హిస్టరీ ఫ్యాకల్టీ, మాజీ స్పేరో స్టేట్ ప్రసిడెంట్ ప్రభాకర్ చౌట్టిని కస్టడిలోకి తీసుకున్నారు.

లక్ష్మీగణపతి ఆలయం చైర్మన్‌గా ముచ్చకుర్తి ప్రభాకర్

చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త : ఆర్టీసిక్రాస్‌రోడ్స్ శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం పునరుద్ధరణ కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యదర్శి వి. అనీల్‌కుమార్ ఉత్తర్వులను జారీ చేశారు. కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ధర్మకర్తలుగా ఎవిఎస్. రమణమూర్తి, జి.హరిత, ఓ.మోహన్‌రావు, సి.వెంకటగోవిందరావు, సిహెచ్.రాజా శ్రీనివాస్, కె.హనుమంతరావు, డాక్టర్ ఎన్.వెంకటరమణరావు, కె.రాజు, జె.సురే ఖ, పి.అరుణశ్రీ, కె.స్వరూప, బి.శివకుమారి, ఎ.దశరత్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

సైఫాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: ఒక చర్చి పాస్టర్‌పై కుట్ర చేసి మహిళను వేదిస్తున్న వారిపై చట్ట ప్రకారం విచారణ జరిపి కఠినంగా తగు చర్యలు తీసుకోవాలని దళిత క్రైస్తవ సంస్థ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ కార్యాలయంలో సంస్థ ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా భూతూర్పర్ పట్టణం, ఏక్తా కాలనీలోని బ్లెసింగ్ మినిస్ట్రిస్ చర్చిలో గత 11 సంవత్సరాలుగా దైవ సేవకురాలుగా పనిచేస్తున్న సిస్టర్ మహిమ మీడియాతో మాట్లాడుతూ ఇదే చర్చిలో అవివాహితయిన దైవ సేవకురాలుగా పనిచేస్తున్న మరొక యువతిపై అసభ్యంగా మాట్లాడమని తనను నలుగురు వ్యక్తులు వేదిస్తున్నారని ఆరోపించారు. మానసికంగా వేదిస్తున్నారని చెప్పారు. అలాగే పాస్టర్ రవివర్మ గురించి తప్పుగా చెబితే రెండు లక్షల రూపాయలు ఇస్తామని అశ చూపించి వేదిస్తున్నారని ఆమె తెలిపారు. పాస్టర్‌పైన కుట్ర జరుగుతున్నదని, చర్చిని కబ్జా చేయాలని చూస్తున్నారని, అలాగే ప్రభుత్వం తనకు రక్షణ కల్పించాలని, నిందితులపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో పాస్టర రవివర్మ, సభ్యులు ధనమ్మ, అన్నమ్మ ఉన్నారు.

పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తను సేకరించాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

ఖుర్జీగూడలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు తప్పనిసరిగా చెత్తను సేకరించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఈమేరకు మంగళవారం కాచిగూడ డివిజన్ లోని ఖుర్జీగూడ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో మెయిన్‌రోడ్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో చెత్తచెదారాలను ఇతర వ్యర్థాలను వేస్తున్నారని, దాని వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పట్ల వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే చెక్క సేకరించే వాహనాన్ని వెంటనే ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. అలాగే తప్పనిసరిగా ఎప్పటికప్పుడు ఇంటింటికి వెళ్ళి చెత్తను సేకరించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. అలాగే చెత్తను ఖాళీ స్థలంలో వేయకూడదని, ఇంటింటికి వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి చెత్తను అందించాలని కాలనివాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించుకోవాలి

కౌన్సిలర్ మహేందర్‌యాదవ్

మట్టి గణపతి ప్రతిమలను అందజేస్తున్న కౌన్సిలర్ మహేందర్‌యాదవ్

దుండిగల్, ఆగస్టు 30 ప్రభాతవార్త : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరు పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించుకోవాలని 9వవార్డు కౌన్సిలర్ బండారి మహేందర్ యాదవ్ అన్నారు. వార్డు పరిధిలోని సాయిబాబా కాలనీవాసుల ఆధ్వర్యంలో సంతోష్ రెడ్డి ఉచితంగా మట్టి గణపతి ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని కాలనీతో పాటు దుండిగల్, సారేగూడేంలలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేందర్‌యాదవ్ కాలనీవాసులకు ప్రతిమలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నెళ్ళుగా ప్లాస్టర్ ఆఫ్‌పారిస్‌తో చేసిన విగ్రహాలపై ప్రజలు మక్కువ పెంచుకొని వాటినే వినియోగించేవారు. తద్వారా పర్యావరణం కలుషితపూరితంగా మారుతోందన్నారు. ఉచితంగా విగ్రహాలను పంపిణి చేసేందుకు ముందుకువచ్చిన సంతోష్‌రెడ్డితో పాటు కాలనీఅసోసియేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

విఆర్‌ఏలకు మద్దతుగా.. గండిమైసమ్మ-దుండిగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుటా విఆర్‌ఏలు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ యువనాయకులు బొంగునూరి సంతోష్‌రెడ్డి తన మద్దతు తెలియజేస్తూ సమ్మెలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఇప్పటికైనా విఆర్‌ఎల సమస్యలను గుర్తించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మానవ హక్కుల కమీషన్ కార్యాలయంలో పంపిణీ

గన్‌ఫౌండ్రి : వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని నాంపల్లిలోని తెలంగాణ మానవ హక్కుల కమీషన్ కార్యాలయంలో చైర్మన్ డాక్టర్ జస్టిస్ చంద్రయ్య, కమీషన్ ధికారులకు, సిబ్బందికి మట్టి వినాయక ప్రతిమలను అందచేశారు. ఈ కార్యక్రమంలో కమీషన్ సభ్యులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అపర సత్యభామగా పేరు గడించిన మహోన్నత నటీమణి జమున

- రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త : తెలుగు చలనచిత్ర రంగంలో అపర సత్యభామగా పేరు గడించిన మహోన్నత నటీ మణి జమున అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో మాజీ ఎంపి, ప్రజానటి డాక్టర్ జమునా రమణరావుకు జీవిత సాఫల్య పురస్కారం బహుకరణ కార్యక్రమం మంగళవారం రాత్రి చిక్క డపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడారు.ఎస్వీ. రంగారావు, రేలంగి, సావిత్రి, ఎన్టీ.రామారావు, అక్కినేనినాగేశ్వరరావులతో సరిసమా నమైన నటి జమున అని, అగ్రకథానాయకుల ప్రాపకం లేకపోయినా ఆమె ఎదిరించి కథానాయికగా నిలిచా రని, పాత్రల కోసం వెంపర్లాడలేదని, అభినయంతో అపర సత్యభామగా జమున గొప్ప పేరు సంపాదించారన్నారు. సభను మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణు గోపాలచారి ప్రారంభించగ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త గరికపాటి వెంకట్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రొఫెసర్ బివి.పట్టాభిరామ్, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు పాల్గొన్నారు.

పాల్గొన్న మంత్రి నిరంజన్‌రెడ్డి, కె.వి.రమణాచారి

ఈ సందర్భంగ ప్రముఖ గాయనీ గాయకులు డిఎ.మిత్ర, అర్చన వెంకటేశ్వరరావు, వైఎస్.రామకృష్ణ, టి.వి.రావు దంపతులు, గంటి రామకృష్ణ, పాండురంగ ప్రసాద్ దంపతులైన గాయనీ గాయకులచే యుగళగీతాలాపన కార్యక్రమం అందరిని అలరించింది. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఎస్వీ.రామారావు వ్యవహరించారు.

అనుమానాస్పద మృతి

చార్మినార్, ఆగష్టు 30, ప్రభాతవార్త : పుట్టకతోనే మతి స్థిమితం లేని 35 సంవత్సరాలు వయస్సు గల ఓ వికలాంగురాలు మృత దేహానికి కాలాఫత్తర్ పోలీసులు శవ పరీక్ష నిర్వహించారు. కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్ కథనం ప్రకారం.....పాతబస్తీ కాలాఫత్తర్‌కు చెందిన పదవి విరమణ చేసిన ఓ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కలరు. కాగా చిన్న అమ్మాయి వహీదా బేగం (35) పుట్టుకతోనే మతిస్థిమితం లేని వికలాంగురాలు. రెండు రోజుల క్రితం చిన్న తమ్ముడు ఇంట్లో వహీదా బేగం మృతి చెందింది. పెద్ద అన్నయ్య ఇషాక్ వికలాంగురాలైన వహీదా బేగం మృతదేహానికి శవ పరీక్ష నిర్వహించాలని కాలాఫత్తర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని మంగళవారం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో శవ పరీక్ష చేయించారు. శవ పరీక్ష రిపోర్టు తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని కాలాఫత్తర్ సిఐ సుదర్శన్ వెల్లడించారు.

మట్టి గణపతుల పంపిణీ

మట్టి గణపతులతో కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, ఆగష్టు 30 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ ప్రజలకు మంగళవారం మట్టి గణపతులను కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మట్టి గణపతులను పూజించాలని ప్రజలకు అవగాహన కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే డివిజన్ ప్రజలకు మట్టి గణపతులను అందజేయడం జరిగిందన్నారు. డివిజన్ ప్రజలందరూ మట్టి గణపతులను ఏర్పాటు చేసి పండుగను పర్యావరణ కాలుష్యరహితంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భారీ గణనాధుడి ఏర్పాటుకు సిద్ధం

వినాయక పండపానికి సంబంధించి పనులను పరిశీలిస్తున్న బండపల్లి సతీష్ గౌడ్

మెట్టుగూడ, ఆగస్టు 30 ప్రభాతవార్త: అకీషా ఫౌండేషన్ చైర్మన్, బిజేపీ కంటెస్టడ్ ఎమ్మెల్యే బండపల్లి సతీష్ గౌడ్ ఆద్వర్యంలో మెట్టుగూడ డివిజన్ పరిధిలోని చిలుకలగూడ మున్సిపల్ గ్రౌండ్‌లో భారి గణనాదుడి ఏర్పాటు చేసేందుకు బండపం ముస్తాబవుతోంది. ప్రతి ఏట అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ సారికూడ పెద్ద ఎత్తున గణణాదుడి వేడుకను నిర్వహించేందుకు పనులు చేస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని బండపల్లి సతీష్ గౌడ్ భక్తులను కోరారు. ప్రజాహితం కోసం తాము వర్గల్ దేవాలయ పూజారులతో శాస్త్రోక్తంగా, సాంప్రదాయ పద్ధతులతో భక్తి శ్రద్ధలతో గణపతిని పూజా కార్యక్రమాలను చేయబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్ చారి, మెట్టుగూడ మహేష్, వినయ్, రవీందర్, శ్రీనివాస్, వంశీ, శివాజీ, కుషాల్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ విద్యా విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి - గవర్నర్ బండారు దత్తాత్రేయ

తార్నాక, ఆగస్టు 30, ప్రభాతవార్త : జాతీయ విద్యా విదానం (ఎన్ ఈ పి)ను 2020 సమర్థవంతంగా అమలు చేయాలని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ అధ్యాపకులకు పిలుపు నిచ్చారు. ఇంగ్లీష్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) లో ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మంగళవారం సా యంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యం కల్గిన విద్యార్థులను తయారు చేసేందుకు వర్సిటీలు కృషిచేయాలని సూచించారు. విశ్వవిద్యాలయాలు నైపుణ్యం లేని నిరుద్యోగ గ్రాడ్యూయేట్లను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలుగా మారకూడదన్నారు. ఇఫ్లూను భాషలు, సాహిత్యాలతో ప్రపంచ స్థాయిలో అత్యుత్తమ సంస్థగా మార్చినందుకు విసి సురేష్‌కుమార్‌ను అభినం దించారు. అనంతరం ఇఫ్లూ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యాధారిత విద్యను యూనివర్సిటీలలో అందించాలని సూచించారు. నూతన విద్యావిధానం... 2020ను ప్రభావవంతంగా అమలు చేయాలని సూచించారు. హర్యానాలో ఇఫ్లూ రీజనల్ క్యాంప్‌ను నెలకోల్పాలని కోరారు. అధ్యాపకులు విద్యార్థులకు రోల్‌మాడెల్‌గా ఉండాలని పిలుపునిచ్చారు. ఇఫ్లూ వైస్ చాన్స్‌లర్, యూజీసీ మెంబర్ ప్రొ. సురేష్‌కుమార్ మాట్లా డుతూ హర్యానాలో రీజనల్ క్యాంపస్ నెలకోల్పేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. ఇఫ్లూకు ప్రపంచ స్థాయి విద్యా సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇఫ్లూ అధికారులు, అధ్యాపకులు, ఉద్యోగులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న బండారు దత్తాత్రేయ

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నం. 22/SE/KPZ/GHMC/2022-23 తేదీ: 30.08.2022

పనిపేరు: (1) RCC రీటెయినింగ్ వాల్స్ నిర్మాణం, అంచనా విలువ/ECV (రూ.లక్షలలో): 684.00. బిడ్‌ల స్వీకరణకు ప్రారంభ తేదీ/సమయం తేది మరియు సమయము: 01.09.2022న మ.2.00గం.లు. 08.09.2022న మ.2.00గం.లు. (2) పనిపేరు : జంక్షన్ అభివృద్ధి పనులు: అంచనా విలువ/ECV (రూ.లక్షల్లో) : 330.00. బిడ్‌ల స్వీకరణ ప్రారంభ/సమయం తేది మరియు సమయం: 01.09.2022న ఉ.11.00గం.లు. 05.09.2022న ఉ.11.00గం. అధికారి పేరు మరియు చిరునామా సెల్ నెం: SE/KPZ/GHMC, 9969930363.

DIPR.No.6247-PP/CL/Advt/1/2022-23 తేదీ: 30.08.2022 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, కూకట్‌పల్లి జోన్, GHMC.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MOHAMMED ABDUL KHALID R/o H No. 18-7-299/180, Aman Nagar A,Yakutpura, Hyd-23, T.S. Have Changed Name as MOHAMMED KHALEED.

★ I, MUMTAZ PARVEEN SULTANA R/o H No. 17-9-158, Flat No G5, Firasath Resd, Kurmaguda, Hyd-59,T.S. Have Changed Name as PARVEEN SULTANA.

(Ro.No.2745322)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కార్మికులకు నూతన వేతన ఒప్పందం

కంపెనీ యూనియన్ అధ్యక్షుడు కె.పి విశాల్‌గౌడ్‌ను సన్మానించిన కార్మికులు

పేట్‌బషీరాబాద్, ఆగష్టు 30 ప్రభాతవార్త: ఏ.ఆర్.లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్-2 కార్మిక నాయకులు, కార్మికులు మంగళవారం కంపెనీ యూనియన్ అధ్యక్షుడు కె.పి విశాల్‌గౌడ్‌ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగాకార్మికులు మాట్లాడుతూ కంపెనీ నూతన వేతన ఒప్పందాన్ని 10వేల రూపాయలు అదనంగా ఇవ్వడానికి యాజమాన్యంతో చర్చించి ఒప్పించిన కె.పి విశాల్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ప్రతి కార్మికునికి రెండు లక్షల రూపాయల ఆరోగ్యభీమా, ప్రతి సంవత్సరం రెండు జతల దుస్తులు, ఒక జత బూట్లు ఇచ్చే విధంగా యాజమాన్యం అంగీకరించిందన్నారు. అంతేకాకుండా కంపెనీల పని చేస్తున్న ప్రతి కార్మికుడి పిల్లల చదువులకు 10వేలు అదనంగా ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించే విధంగా కృషి చేసినకె.పి విశాల్‌గౌడ్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.టి ప్రసాద్, ఉపాధ్యక్షుడు రమణమూర్తి, సంయుక్త కార్యదర్శులు యం.గోవర్ధన్, ఆర్.కృష్ణ, పి.కృష్ణ, రామ్మూర్తి, యం.సురేష్ ఉన్నారు.

గణేష్ ఉత్సవాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

కమిషనర్ వంశీకృష్ణకు వినతి పత్రం అందజేస్తున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

నిజాంపేట్, ఆగష్టు 30 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వంశీ కృష్ణకు మంగళవారం భాగ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణేష్ నిమజ్జనం కోసం ప్రగతినగర్ అంబీర్ చెరువు, నిజాంపేట్ పాపయ్యకుంట, హిల్‌కౌంటీ వద్ద పత్తికుంట, బాచుపల్లి పెద్ద చెరువులలో నిమజ్జన ఏర్పాట్లతో పాటు రోడ్ల మరమ్మత్తులు, వీధిలైట్లు ఏర్పాటు చేయా లని వినతి పత్రంలో పేర్కొన్నారు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలో ఎస్ఎన్‌డిపి, డ్రైనే జీ పనుల కోసం రోడ్లను తవ్వడంతో గుంతలమయంగా మారిందని, వెంటనే యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేయించి నిమజ్జనానికి ఇబ్బంది కలుగకుండా కార్పొ రేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాలు విజయవంతం అయ్యేవిధంగా సహకరించాలని కోరారు.

భయభాంత్రులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

అఫ్జల్‌గంజ్, ఆగస్టు 30, ప్రభాతవార్త : గత ఎన్నికలో టిఆర్ఎస్‌కు అనుకూలంగా ఓట్లు వేస్తారని, పలుమార్లు దాడి చేసి భయభాంత్రులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భూత్పూర్ ఏక్తా కాలని చర్చి పాస్టర్ రవివర్మ, సిస్టర్ మహిమలు మంగళవారం రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ కార్యాలయంలో పిటిషన్ దాఖాలు చేశారు. ఈ పిటిషన్‌పై స్పందించిన కమీషన్ మహబూబ్‌నగర్ జిల్లా ఎస్‌పికి అక్టోబర్ 17వ తేదిలోగా పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం బాధితులు హెచ్ఆర్‌సి ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ2015 బ్లెస్సింగ్ మినిస్ట్రీట్ చర్చిని ప్రారంభించడం జరిగిందన్నారు. 2018లో నిధులను సేకరించి పూర్తి స్థాయి డెవలప్‌మెంట్‌ను చేయడం జరిగిందన్నారు. నాటి నుంచి చర్చిలోని కొందరు సభ్యులు కుట్రపన్ని తనపై పలుమార్లు దాడులు చేసి అక్కడ నుంచి తరిమికొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారు వాపోయారు. స్థానిక కాంగ్రెస్‌నా యకులు కాంగ్రెస్‌కు ఓట్లు వేయించాలని,లేనిపక్షంలో చర్చిలో ఉండవని బెదిరించినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం టిఆర్ఎస్‌కు ఓట్లువేపిస్తావా, అంటూ భౌతిక దాడులకు దిగడంతో పాటు తీవ్ర భయబాంత్రులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇదిలా ఉండగా ఈ చర్చిలో సిస్టర్‌గా విధులు నిర్వర్తించే మహిమ సిస్టర్‌ను బెదిరించడంతో డబ్బులు ఆశ చూపి పాస్టర్ రవివర్మపై తప్పుడు ఆరోపణలు చేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మానవహక్కుల కమీషన్‌ను ఆశ్రయించడం జరిగిందన్నారు.

గొప్ప మానవతా వాది సీఎం కేసీఆర్

- తెలంగాణ లీగల్ సెల్ న్యాయవాదులు

ధర్నాచౌక్, ఆగస్ట్ 30, ప్రభాతవార్త : ఎక్కడ ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునే గొప్ప మానవతావాది ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ లీగల్‌సెల్ న్యాయవాదులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి, కొంతం గోవర్ధన్‌రెడ్డి, వీరమల్ల రామ్ నర్సింహాగౌడ్, తూడి శ్రీధర్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ గాల్వాన్ లోయలో చైనా సైనికులతో జరిగిన ఘర్షణలో వీరమరణం పొందిన 19

మట్టి గణనాథుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం...

చాక్లెట్ గణనాథుడిని ఎమ్మెల్యేకు అందజేస్తున్న చిన్నారి అన్విక

మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి, యాదగిరి

మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్న సుందర్‌రెడ్డి, స్వప్న, నల్ల రఘుమారెడ్డి

గణనాథులను పంపిణీ చేస్తున్న చైర్మన్ అనితానాయక్ తదితరులు

మట్టి విగ్రహాన్ని గోవర్ధన్‌రెడ్డికి అందజేస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

మట్టి వినాయకుడి విగ్రహాలు పంపిణీ చేస్తున్న జంగం శ్వేత, రాజశేఖర్‌రెడ్డి

విగ్రహాలను అందజేస్తున్న ఇన్స్పెక్టర్ మధుసూదన్, కార్పొరేటర్ పవన్‌కుమార్

మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్న లక్ష్మీప్రసన్న తదితరులు

పుస్తకాలు, విగ్రహాలను పంపిణీ చేస్తున్న విజయరంగ, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా

విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఆకుల మహేందర్, దయాకర్‌రెడ్డి తదితరులు

పంచ తులసి సహిత మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న సిరూర్ బాలరాజ్

మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న యెల్మేటి అమరేందర్‌రెడ్డి తదితరులు

మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్న నాచం సుధాకర్

సరూర్‌నగర్, ఉప్పల్, సైదాబాద్, ఎల్.బి.నగర్, మలక్‌పేట, వనస్థలిపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త : వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలు మట్టి గణపతులనే పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మీర్‌పేట్, జల్‌పల్లి మున్సిపాలిటీల పరిధిలోని పలు వీకర్ సెక్షన్‌కాలనీల్లో సోమవారం అహ్మద్‌బామ్, ఆంజనేయులు, జగన్‌గౌడ్, నవీన్, సుధాకర్, అర్జున్, భరత్, శివ సాయి, ఆకాష్, అక్షయ్, అమృత్‌ల ఆధ్వర్యంలో ఆయన మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి వంగేటి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచ తులసి సహిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ... పర్యావరణ పరిరక్షణ నిమిత్తం రాష్ట్ర విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలతో పంచ పంచ తులసి విత్తనాల సహిత మట్టి గణపతులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని మీర్‌పేట్ కార్పొరేషన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, 3వ డివిజన్ ఇంఛార్జి సిరూర్ బాలరాజ్ తెలిపారు. డివిజన్‌లోని రాఘవేంద్ర నగర్, గాయత్రీనగర్ ఫేజ్-2, గాయత్రీ హిల్స్ తదితర కాలనీల ప్రజలకు పంచతులసి విత్తనాల సహిత మట్టి గణపతుల విగ్రహాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు ప్రభాకర్‌రావు, కుమార్, వీర్రాజు, విజయ్‌కుమార్, శరత్‌బాబు, నాగేశ్వర్ రావు, పండరరావు, సుధాకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

నిరంజన్‌చారి ఆధ్వర్యంలో... ఉప్పల్ గణేష్ ఉత్సవసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్, అధ్యక్షులు భాషపల్లి నిరంజన్ చారి ఆధ్వర్యంలో మట్టి వినాయకవిగ్రహాలు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను, జ్యూట్ బ్యాగులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్యనగర్, సౌత్‌స్వరూప్‌నగర్, పద్మావతి కాలనీలో ఉప్పల్ సెక్టార్ సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడీ టీచర్స్‌కి మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనగర్ కాలనీ పెద్దలు పోగుల దయాకర్‌రెడ్డి, పోగుల ఎల్లారెడ్డి, అధ్యక్షులు విజయ్, సౌత్ స్వరూప్ నగర్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, రమణ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

దేప భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో... మట్టి గణపతిని పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిస్తూ మంగళవారం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ సెక్రటరీ, మహాత్మాగాంధీ లాకాలేజీ చైర్మన్ గంగుల గోవర్ధన్‌రెడ్డికి మట్టి వినాయకుడిని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, బండి మధుసూదన్‌రావు, నల్లంకి ధనరాజ్‌గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శివనేత ఆధ్వర్యంలో... కొత్తపేట డివిజన్ బిజెపి ఓబీసీ మోర్చా సెక్రటరీ శివనేత ఆధ్వర్యంలో మోహన్‌నగర్‌లో మంగళవారం మట్టి గణపతిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి చైతన్యపురి ఇన్స్పెక్టర్ మధుసూదన్, డిఐ వెంకన్న, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగమల్లు, కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, గీతారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై మట్టి విగ్రహాలను పలువురికి పంపిణీ చేశారు.

గణపతి పుస్తకాల పంపిణీ... వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కొత్తపేట, చైతన్యపురి డివిజన్లోని పలు ప్రాంతాలలో మట్టి గణపతులు, పూజా పుస్తకాలను రాహుల్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ కొత్తపేట శాఖ అధ్యక్షుడు డాక్టర్ బి.విజయరంగా కార్యక్రమంలో పాల్గొని మట్టి విగ్రహాలను గణపతి పూజ పుస్తకాలను అందజేశారు.

బొగ్గరపు ఆధ్వర్యంలో.... వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా ఎమ్మెల్సీ నివాసంలో మట్టి గణపతులను పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుగ్గారపు శరత్‌చంద్ర, బుగ్గారపు వరుణ్‌చంద్ర, డాక్టర్ గుప్తా, అశోక్, రాజు, సత్తయ్య, అమర్‌నాథ్, శ్రీనివాస్, జ్యోతి పాల్గొన్నారు.

లింగోజిగూడ డివిజన్‌లో... డివిజన్‌లోని లిబర్టీచౌరస్తా, అంబేద్కర్ చౌరాస్త, ధర్మపురి కాలనీ, జానకి ఎన్‌క్లేవ్‌లలో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి మట్టి గణనాథుడి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఇ వెంకటేష్, జవాన్ శంకర్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ప్రవీణ్‌రెడ్డి, సంతోష్, నరే ందర్‌రెడ్డి, జైపాల్, శ్రీకాంత్, గౌస్, నరేష్, యశ్వంత్ పాల్గొన్నారు.

చాక్లెట్‌తో చేసిన గణనాథుడు... చంపాపేటడివిజన్‌కు చెందిన చిన్నారి అన్విక చాక్లెట్‌తో చేసిన గణనాథుడిని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో నిషికాంత్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

సామ సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో... యాకుత్‌పుర నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్నల ఆధ్వర్యంలో ఐఎస్‌సదన్‌చౌరస్తాలో మట్టి గణనాథుడి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చంపాపేటలో... దుర్గానగర్ కాలనీ కమాన్ వద్ద బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండ యాదగిరి ఆధ్వర్యంలో మట్టి గణనాథుడి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు చీర శ్రీనివాస్, డిఆర్ శ్రీకాంత్, యాదిరెడ్డి, అనసూయ, ఉషా, గోపాల్ ముదిరాజ్, భానుప్రకాష్‌రెడ్డి, శివగౌడ్, జగదీష్‌గౌడ్, టిల్లు యాదవ్, సుర్పి పెంటయ్యగౌడ్, చందు తదితరులు పాల్గొన్నారు.

ఐఎస్ సదన్ డివిజన్‌లో... ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీనగర్ కాలనీ, వైశాలినగర్, కృష్ణానగర్, ఆదర్శనగర్‌లలో మట్టితో చేసిన గణనాథుడి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మలక్‌పేట మార్కెట్‌లో... పర్యావరణ పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనితానాయక్ పేర్కొన్నారు. మలక్‌పేట మార్కెట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పలువురికి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌జిఎస్ దామోదర్, కొరుడు భీమేశ్వర్, బట్కిరి విద్యానంద్, చేగూరి వెంకటరమణ, దుగ్గు జగదీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నాచం సుధాకర్ ఆధ్వర్యంలో.. దిస్టూడెంట్ సర్వీస్ గిల్డ్ హైస్కూల్ అధినేత, గ్రీన్‌హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు నాచం సుధాకర్ ఆధ్వర్యంలో చాదర్‌ఘాట్ పాఠశాల, గ్రీన్ హిల్స్ కాలనీలో 500 మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి రమేష్, సి. వెంకన్న, సంతోష్, శ్రీనివాస్, శివాజీ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ మలక్‌పేటలో... ఓల్డ్ మలక్‌పేట శ్రీ పోచమ్మ ఆలయంవద్ద డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మట్టి గణనాథులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున ఆలయచైర్మన్ చౌకి రవికుమార్, వేముల విజయ్‌కుమార్, ముప్పిడి శ్రీనివాస్, రాజు, హరిప్రసాద్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బ్యాంక్ కాలనీలో... పర్యావరణ పరిరక్షణకు మట్టి గణనాథులను పూజించాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో కాలనీ అధ్యక్షురాలు సరస్వతి ఆధ్వర్యంలో మట్టి గణనాథులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టితో చేసిన చిన్న విగ్రహాలను పూజించి అనంతరం మంచి నీటిలో నిమజ్జనం చేయాలన్నారు. కార్యక్రమంలో బాలకృష్ణ, కృష్ణకుమారి, మల్లికార్జున్, శ్రీలత, ప్రసన్నలతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

సచివాలయనగర్‌లో... బి.యన్.రెడ్డినగర్ డివిజన్ సచివాలయనగర్‌లో డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులు నరసరాజు, మూర్తి, అశోకరెడ్డి, మహిళా నాయకురాలు మాధవి, అప్పారావు, బాబురావు, డివిఎస్ ప్రసాద్, బసవయ్య, ప్రెసిడెంట్ కుర్మారావు తదితరులు పాల్గొన్నారు.

రూ. 80 లక్షలతో అభివృద్ధి పనులు : బేతి

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ రజితరెడ్డి తదితరులు

ఉప్పల్, ఆగస్టు 30 ప్రభాతవార్త : ఉప్పల్ గాంధీనగర్, న్యూశాంతినగర్‌లో రూ. 80 లక్షల వ్యయంతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరుంధతి సంక్షేమ సంఘము మొదటి అంతస్తు రూ.22.00 లక్షలతో, న్యూ శాంతినగర్ సీసీ రోడ్ 59.50లక్షలతో చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, కార్పొరేటర్ కాలనీలో విస్తృతంగా పర్యటించి కాలనీవాసులను కలిసి సమస్యలు అడిగితెలుసుకుని సమస్యలను దశలవారీగా పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాకారం లక్ష్మణ్, నగరం వెంకటేష్, సుక్క కిరణ్, సుక్క జీవం, గుండె రాజు, మేకల కృష్ణ, కుమార్, ఎర్ర రాందాస్, న్యూ శాంతి నగర్ ఫేస్ 1 కాలనీ ఉపాధ్యక్షులు దాయాల అమర్, ఏ.వీరయ్య, వెంకటేష్ కురమ, ఎస్.వెంకటేష్, న్యూ శాంతినగర్ ఫేస్ 2 అధ్యక్షులు వెంకటేష్, సిద్ధి రాములు, కావాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రాల చెరువు వద్ద ఏర్పాట్ల కోసం వినతి

సరూర్‌నగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మీర్‌పేట్ మంత్రాల చెరువు వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని మీర్‌పేట్ కార్పొరేషన్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు పసునూరి బిక్షపతిచారి కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన పలువురితో కలిసి కార్పొరేషన్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా చెరువుకట్టపై విద్యుత్‌లైట్లు, బారికేడ్లు, విగ్రహాల నిమజ్జనానికి క్రేను, సిబ్బందిని ఏర్పాటు చేయాలనీ అదే విధంగా రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కీసర గోవర్ధన్‌రెడ్డి,కోడూరు సోమేశ్వర్, భీమ్‌రాజ్, అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్, రవి నాయక్, దేవేందర్, జగన్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా సహకార సంఘాలు

తుర్కయాంజల్, ఆగస్టు 30 ప్రభాతవార్త : సహకార సంఘాలు రైతులకు అండగా ఉంటాయని రంగారెడ్డి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం ఖాతాదారుడు, బ్రాహ్మణపల్లికి చెందిన రైతు కొంతం పెంటారెడ్డి మృతి చెందడంతో తక్షణ సహాయం కింద మృతుని కుటుంబ సబ్యులకు రూ.25 వేల చెక్కును చైర్మన్ సత్తయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా సహకార సంఘాలు రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, కౌన్సిలర్ కొండ్రు మల్లేష్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ డ్వాక్రా రీసోర్స్ పర్సన్ మహిళలపై కమిషనర్ ఫిర్యాదు

సరూర్‌నగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త: ఈ నెల 25వ తేదీన కొంగర కలాన్‌లో జరిగిన జిల్లాకలెక్టరేట్ నూతన భవన సముదాయం, సిఎం సభ సందర్భంగా తన పేరును దుర్వినియోగం చేసిన ఇద్దరు మహిళా రిసోర్స్ పర్సన్లపై బడంగ్‌పేట్ కార్పొరేషన్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. కలెక్టరేట్ భవన సముదాయం ప్రారంభం సందర్భంగా నిర్వహించిన సిఎం కెసిఆర్ సభకు డ్వాక్రా మహిళలు రావాలని బడంగ్‌పేట్‌కు చెందిన రీసోర్స్ పర్సన్లు పద్మ, కవితారెడ్డిలు డా వ్రాక్రా గ్రూపుల్లోని మహిళలపై ఒత్తిడి తేవడమే కాకుండా రాని వారు రూ.500 ఫైన్ కమీషనర్ ఖాతాలో వేయాలని వాట్సాప్ గ్రూపులో మెసేజులు చేశారు. ఇవి కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంలో స్పందించిన కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి తన ప్రతిష్టకు భంగం కలిగించిన పద్మ, కవితారెడ్డిలపై చర్యలు తీసుకోవాలని ఇన్స్పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.

వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపిదే విజయం : కేంద్రమంత్రి దేవిసింగ్‌చౌహాన్

వ్యాక్సినేషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి దేవిసింగ్‌చౌహాన్ తదితరులు

తుర్కయాంజల్, ఆగస్టు 30 ప్రభాతవార్త : కేంద్ర పర్యటకశాఖ మంత్రి దేవి సింగ్‌చౌహాన్ తుర్కయాంజల్ పురపాలకసంఘపరిధిలోని ఇంజాపూర్ గ్రామంలో కోవిడ్ వాక్సిన్ సెంటర్‌ను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి పార్లమెంటు నియోజవర్గానికి ఒక కేంద్ర మంత్రిని కేటాయించారని ఇందులో భాగం గానే దేవిసింగ్‌చౌహాన్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గపరిధిలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారని తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ రాబోయేఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని అమలు కాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు బోసుపల్లి ప్రతాప్, బిజెపి కౌన్సిలర్ కౌశల్, ఫ్లోర్ లీడర్ కడారి శ్రీలతఅనిల్‌కుమార్, నాయకులు దయానంద్‌గౌడ్, పోరెడ్డి అర్జున్‌రెడ్డి, లచ్చిరెడ్డి, పొట్టి రాములు, పోరెడ్డి నరసింహారెడ్డి, బచ్చిగళ్ళ రమేష్, అంజయ్యయాదవ్, తుళ్ళ నరసింహగౌడ్, రామ్‌రెడ్డి, కార్తీక్‌గౌడ్, పురుషోత్తం, అధికారులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలి: ఇన్స్పెక్టర్ భాస్కర్

సమావేశంలో మాట్లాడుతూ బాలాపూర్ ఇన్స్పెక్టర్ బొడ్డుపల్లి భాస్కర్

సరూర్‌నగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త: బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా జరగాలనీ ఇందుకు అందరూ సహకారం అందివ్వాలని ఇన్స్పెక్టర్ బొడ్డుపల్లి భాస్కర్ కోరారు. బాలాపూర్ పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఉత్సవ కమిటీల వారితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ 9 రోజుల పాటు జరిగే ఉత్సవాలు ప్రశాంతవాతావరణంలో జరిగే విధంగా పోలీసులకు సహకరించాలని సూచించారు. ఇంకా ఈ సమావేశంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, జల్‌పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎస్ఐలు, పార్టీల నాయకులు, ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు రేపు హరికథా కార్యక్రమాలు

వనస్థలిపురం, ఆగస్టు 30 ప్రభాతవార్త : వనస్థలిపురం భక్త సమాజం శ్రీ గణేష్ ఆలయ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో బుధ, గురువారం రోజున మదజ్జాడ ఆదిబట్ల నారాయణదాసు 159వ జయంతిని పురస్కరించుకొని శ్రీ బాసర సరస్వతి ఉపాసకులు, ఆల్ ఇండియా రేడియో, టివి కథకులు బి.లక్ష్మినారాయణ భాగవతార్‌చే శ్రీ వినాయ కవిజయం హరికథా కార్యక్రమం, అదే విధంగా గురువారం సాయంత్రం 6.30 గంటలకు వి.నాగరాణి భాగవతారిణిచే శివలీలలు హరికథా కార్యక్రమాలు ప్రదర్శించబడతాయని సిహెచ్‌విఆర్‌కె మూర్తి తెలిపారు. కళాకారులు, నాటక అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

హరితహారంలో భాగస్వాములు కావాలి

సైదాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి అన్నారు. జిఎ-1 కాలనీలోని పద్మావతి కళ్యాణమండపంలో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ యుగేందర్‌రెడ్డి, నర్సింహా, సుజాత, రామరాజు, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

తార్నాక దక్కన్ కాలేజ్ ఫ్రెషర్స్ డే వేడుకలు

తార్నాక, ఆగస్టు 30 ప్రభాతవార్త: తార్నాకలోని దక్కన్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుక లాలాపేట్‌లోని నఫీజ్ హాల్లో దూందాంగా జరిగింది. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతాయని కాలేజ్ కరస్పాండెంట్ హుస్సేన్ చెప్పారు. చదువుతో పాటు తాము ఆటలకు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరమేశ్వర్, ప్రిన్సిపల్, జావేద్ హుస్సేన్,సైని వెల్ఫేర్ ఫౌండేషన్ అజాద్ మక్‌సూసితో పాటు పలువురు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సెప్టెంబర్ 4 నుండి ఉచిత రేషన్ బియ్యం

సరూర్‌నగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త: బాలాపూర్ మండల పరిధిలోని ప్రాంతాల్లో తెల్ల రేషన్‌కార్డుదారులు ఉన్న వారికి సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఉచిత రేషన్ బియ్యం కోటా 4వ తేదీ నుండి పంపిణీ చేయడం జరుగుతుందని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు టేకుల శశిధర్‌రెడ్డి తెలిపారు. కార్డులో పేరు ఉన్న ఒక్కొక్కరికి 15 కిలోల చొప్పున బియ్యం పంపిణీ ఉంటుందని ఆయన వెల్లడించారు.

సమావేశాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు

హయత్‌నగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త : కౌన్సిల్ మీటింగ్‌కు సంబంధించి సమాచారం ఇవ్వకపోవడం మున్సిపాటిలో కొనసాగుతున్న అవినీతి, అధికార దుర్వినియోగాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ సభ్యులు మంగళవారం తట్టిఅన్నారంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశాన్ని బయ్‌కాట్ చేసి వార్డు కార్యాలయంముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం విషయమై కమిషనర్ తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని, ఎజెండాలో పలుఅంశాలను చేర్చాలని తాము చెప్పినా చైర్‌పర్సన్, కమిషనర్ పెడచెవిన పెడుతున్నారని మండిపడ్డారు. వార్డుల అభివృద్ధికోసం నిధులు కేటాయించాలని కోరినా పట్టించుకోవడం లేదని, 8 నెలల క్రితం వార్డుకు 25 లక్షలు కేటాయించినా ఇంతవరకు బడ్జెట్‌లో పెట్టలేదన్నారు. చైర్‌పర్సన్, కమిషనర్ చర్యల కారణంగా వార్డులలో అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజేందర్, నరేందర్‌రెడ్డి, జయశ్రీ, గీత, అనుపమ, అనురాధ, మణెమ్మ, అనూష, సుజాత పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 30 ప్రభాతవార్త : అబ్దుల్లాపూర్ మండల కేంద్రంలోని శివ గార్డెన్స్‌లో అబ్దుల్లాపూర్ మండలం పెద్దఅంబర్‌పేట్, తుర్కయంజాల్ మున్సిపాలిటీలకు చెందిన 163 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎంపిపి బూర రేఖతో కలిసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్, ఎమ్మార్వో అనితారెడ్డి,